## 7576 ఓట్ల మెజార్టీతో గెలిచిన ఆనం



సంగం జూన్ 4 ప్రభాతవార్త ఆత్మకూరు శాసనసభ్యులుగా మరోసారి ఆనం రామనారాయణరెడ్డి ఘన విజయం సాదించారు. రామనారాయణరెడ్డి మొదట వెనుకంజలో పడినప్పటికి చేజర్ల దాని తరువాత సంగం మండలానికి వచ్చే సరికి అనూహ్యరీతిలో ఆయన 7576 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు. కేవలం సంగం మండలంలోనే 3 వేల ఓట్లు పైచిలుకు ఓట్లు వచ్చినట్లు నాయకులు చెబుతున్నారు. మొదట్‌లో నాయకులు డీల పడ్డపటికి తరువాత సంగం మండలం పూర్తి అయ్యే సరికి ఆ యన 7576 ఓట్లతో విజయం సాధించి డిక్లరేషన్ అందుకోవడంతో టిడిపి,జనసేన నేతలు ఆనందో త్స హాలలో మునిగి తేలారు.




## ఉద్యోగులను నిర్లక్ష్యం చేసినందుకే జగన్ ఓటమికి కారణం



నెల్లూరు అర్బన్,జూన్4,ప్రభాతవార్త ప్రభుత్వ ఉద్యో గుల మనోభావాలను దెబ్బతీసే ఏ ప్రభుత్వానికైనా ఇదే పరిస్థితి ఉద్యోగాలు నిర్లక్ష్యం చేసినందుకే జగన్ ఓటమి కారణ మైందని చెప్పి ఏపీజేఏసి అమరావతి జిల్లాచైర్మన్,రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్లం పాటి పెంచ ల్‌రెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. 2020 2024కు గాను జగన్ ప్రభుత్వ ఉద్యోగుల పట్లమొండి వైఖరిని చూపించిందని,ఉద్యో గుల పట్ల ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోకపోవడం వలనే ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగులు జ గన్ ప్రభుత్వానికి సమాధానం చెప్పారని,ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలను విస్మరిం చిన ఏ ప్రభుత్వానికైనా ఇదే పరిస్థితి అని ఏపీజెఎసి అమరావతి చైర్మన్,రెవెన్యూ సర్వీ సెస్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు అల్లంపాటిపెంచలరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లాలో ఎన్‌డిఏ కూటమి క్లీన్‌స్వీప్

-ఉమ్మడి జిల్లాలోనూ 10కి 10 స్థానాలు కైవశం

-సర్వేపల్లిలో మంత్రి కాకాణిపై సోమిరెడ్డివిజయం,

-రూరల్‌లో కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి హ్యాట్రిక్

-నగరంలో నారాయణ,ఆత్మకూరులో ఆనం విజయోత్సవాలు

-కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి



**నెల్లూరు,జూన్4 ప్రభాతవార్త –విద్య** వైకాపా పార్టీకి కంచు కోటగా ఉన్న ఉమ్మడ్డి నెల్లూరు జిల్లాలో అందరి అంచనాలను తలకిందులూ చేస్తూ 2024 ఎన్నికల ఫలితాల్లో ప్రజలు తీర్పు ను వెలువరించారు. జిల్లాలోని 10 స్థానాల్లో 10 స్థానానలు కూటమి కైవశం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. అలాగే నూతన నెల్లూరుజిల్లాలోని 8 స్థానాల్లోనూ కూటమి అభ్యర్ధులు అన్నీ స్థానానలు కైవశం చేసుకుని విజయదుందుభి మెగించారు. మంగళవారం నెల్లూరు రూరల్ పరిది లోని ప్రయదర్శిని ఇంజనీ రింగ్ కళాశాలలో నిర్వహించిన 2024 సార్వతిక్ర ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఈ మేరకు ఫలితాలు వెల్లడైయ్యాయి. తోలుత నెల్లూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నుండి మాజీమంత్రి పొంగూరు నారాయణ పోటీ చేయగా వైకాపా పార్టీ నుండి ఎం డీ ఖలీల్ పోటీ పడ్డారు. వీరిలో సుమారు 72489 ఓట్ల మెజా రిటీతో విజయకేతనం ఎగురవేశారు. నెల్లూరు రూరల్‌లో సిట్టిం గ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేయగా వైకాపా పార్టీనుండి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పోటీ చేశా రు. వీరిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 31971 మెజారీటతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించి తనకు రూరల్‌లో తిరుగులేదని మరో మా రు చాటి చెప్పారు. కొవూరులో ఎంపీ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై పోటీ చేసి 49996 అత్యధిక ఓట మెజారిటో జయకేతనం ఎగురవేసి రాజకీయ కుటంబాలకు సవాల్‌విసిరారు. అలాగే ఆత్మకూరు లో తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి,వైకాపా పార్టీనుండి మేకపాటి విక్రమ్‌రెడ్డిలు తలపడగా నువ్వానేనా అంటూ సాగిన ఈ పోటీలు ఆనం రామనారాయణరెడ్డికి ఆత్మకూరు ప్రజలు 7016 ఓట్ల మెజారిటీతో పట్టం కట్టారు. ఉదయగిరిలో తెలుగుదేశం పార్టీనుండి కాకర్ల సురేష్ పోటీ చేయగా వైకాపా నుండి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు పోటీ చేశారు. వీరు ఇరువురి మద్య గట్టి పోటీ నెలకొ నగా తెలుగుదేశం అభ్యర్ధి కాకర్ల సురేష్ 9566 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. కావలిలో తెలుగుదేశం తరపున కావ్య కృష్ణారెడ్డి , వైకాపా తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డిలు ప్ర తాప్‌కుమమార్‌రెడ్డితోపాటూ ఇండిపెడెంట్ అభ్యర్ధిగా పసుపు లేటి సుధాకర్‌లు పోటీపడ్డారు. వీరిలో కావ్యకృష్ణారెడ్డి 29700 ఓట్ల మెజారిటీతో విజయం సొంతం చేసుకున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా పార్టీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరపున మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు పోటీ పడగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 15999 మెజారిటీ ఘన విజయాన్ని సొంతం చేసుకుని తన గత పరాభవాలకు చరమగీతం పాడారు. గూడూరులో పాశం సునీల్ కుమార్ 19915 ఓట్లతో విజయం సాధించగా , సూళ్లూరుపేటలో నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవల విజశ్రీ 29115 ఓట్ల మెజారిటీతో విజయం సొంతం చేసుకుంది. అలాగే వెంకటగిరిలో మాజీ ఎమ్మెల్యే గురుగోండ్ల రామకృష్ణ, వైకాపా అభ్యర్ధి నేదురుమల్లి పై 15454 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నూతనంగా జిల్లాలో కలిసిన కందుకూరులో తెలుగుదేశం పార్టీ తరపున ఇంటూరి నాగేశ్వరరావు, వైకాపా తరపున బుర్రా మధుసూదన్‌రావులు పోటీ పడగా 17813 ఓట్ల ఆదిక్యంతో తెలుగుదేశం అభ్యర్ధి ఇంటూరి విజకకేతనం ఎగురవేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోగా పోగా వైకాపా జిల్లాలోని అన్నీ అసెంబ్లీ స్థానాలతోపాటూ పార్లమెంటు స్థానాన్ని కూడా కైవశం చేసుకుంది. అయితే ప్రస్తుతం 2024 ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. జిల్లాలోని అన్నీ అసెంబ్లీ స్థానాలను తెలుగుదేశం కైవశం చేసుకుని వైకాపాకు జిల్లాలో నిలవనీడ లేకుండా చేసింది. అలాగే ఎంపీ అభ్యర్ధులుగా తెలుగుదేశం పార్టీ నుండి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైకాపా పార్టీ నుండి విజయసాయిరెడ్డిలు పోటీ చేయగా వేమిరెడ్డి అత్యధికగ మెజారిటీతో ఘన విజయం సాధించారు. విజయం సాధించిన అభ్యర్ధులకు రిటర్నింగ్ అధికారులు సర్టిపికేట్స్‌ను అందజేగా జిల్లా వ్యాప్తంగా బిజేపి, జనసేన, తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

## 72,489 ఓట్లతో భారీ విజయం



**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త – వైద్యం** ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారిగా నగర నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పొంగూరు నారాయణ సార్వత్రిక ఎన్నికల్లో విక్టరీ కొటారు. భారీ విజయం సాధించారు. కనుపరిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజు నిర్వహించిన కౌంటింగ్‌లో వైసిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ పై విజయం సాధించారు. మొత్తం 18 రౌండ్లలో కౌంటింగ్ జరిగింది. ప్రతి రౌండ్‌లోను నారాయణ స్పష్టమైన ఆదిత్యాన్ని కనపరిచి మెజారిటీ వైపు దూసుకెళ్లారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో తొలి ఫలితం విడుదలైంది. ప్రతి రౌండ్‌లో నారాయణ ఆదిత్యం ప్రదర్శిస్తున్నట్లు వైసిపి తరపున పాల్గొన్న కౌంటింగ్ ఏజెంట్లు నేరచబడిపోయారు. కౌంటింగ్ కేంద్రం సమీపంలో ఉన్న ఆ పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరుగా జారుకున్నారు. ఖలీల్ అహ్మద్ శిభిరంలో నైరాశ్యం నెలకొంది.

– **విజయోత్స వంలో** టిడిపి కార్యకర్తలు మంచి మెజారిటీతో విజయం సాధించడంతో టిడిపి కార్యకర్తల్లో ఫుల్ జోష్ నెలకొంది. పలువురు కార్యకర్తలు నగరంలోని గోమతి నగరంలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకుని సంబరాలు చేసుకున్నారు.

– డిక్లరేషన్ అందజేసిన ఆర్‌వో నారాయణ విజయం సాధించటంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారాయణకి డిక్లరేషన్ అందజేసారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఇది తన విజయం కాదని పార్టీ కార్యకర్తలు, ప్రజల విజయమన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్నప్పుడు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ప్రస్తుతం అంతకన్నా ఎక్కువగా అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తానన్నారు. నగరంలో అసంపూర్తిగా ఆగిపోయినా భూగర్భ డ్రైనేజీ తాగునీటి పథకాలను తక్షణమే పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు.

ముందే ఊహించిన విజయం నారాయణ గెలుపు పట్ల పలు పార్టీ కార్యకర్తలు, ప్రజలు ముందు నుంచే ఎంతో నమ్మకంగా ఉన్నారు. ఆర్థిక అంగబలంతో పాటు గతంలో నగరానికి చేసిన అభివృద్ధి పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం నారాయణపై పోటీ చేసిన ఖలీల్ అహ్మద్ బలహీన అభ్యర్థి కావడంతోనే విజయం నారాయణ సొంతమైందని పేర్కొంటున్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ఖలీల్ అహ్మద్‌కి సహకరించకపోవడంతో ఓటమిలో ఇది ముఖ్యపాత్ర పోషించింది.

## కోవూరులో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఘన విజయం



**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరు టీడీపీ అభ్యర్థిగా తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.. 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై 52363 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో మంగళవారం జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో 24 రౌండ్ల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది. తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంతిరెడ్డి 40 రోజుల పాటు భారీ ఎండను సైతం లెక్క చేయక తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగారు. ఒకవైపు ప్రసన్నకుమార్‌రెడ్డి.. వేమిరెడ్డి దంపతులు పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ ఫిరాయించారని, వారిపై లేనిపోని మాటలు చెప్పి ప్రజల మెప్పు పొందాలని ప్రయత్నించారు. ప్రశాంతిరెడ్డి ఏ రోజుకు ఆ రోజు ప్రసన్నకుమార్‌రెడ్డి మాటకు ధీటుగా సమాధానమిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగారు. దీంతో పాటు ఇందుకూరుపేట, బుచ్చి, విడవలూరు, కొడవలూరు నుంచి భారీ స్థాయిలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరడం కూడా ప్రశాంతిరెడ్డికి కలిసి వచ్చింది. పార్టీలో చేరిన వారితో అంతవరకు పార్టీలో ఉన్న వారిని సమన్వయం చేసుకుని ఈ ఎన్నికల సంగ్రామంలో తనదైన శైలిలో ముందుకు సాగారు. తాము ప్రజలకు సేవ చేసేందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చామే తప్ప ప్రసన్నకుమార్‌రెడ్డి లాగా ప్రకృతి వనరులను దోచుకోవడానికి రాలేదని చెప్పడం, తాము చేసిన సామాజిక కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగడం ప్రశాంతిరెడ్డికి కలిసి వచ్చాయి. దీంతో పాటు తాను సేవకురాలినే తప్ప నాయకురాలిని కాదని, ఒక్కసారి అవకాశం ఇస్తే తాము ఏమిటో చూపిస్తామని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఆమెకు పూర్తిగా కలిసి వచ్చాయి. ముఖ్యంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంలో ప్రశాంతిరెడ్డితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, వీరితో పాటు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమిష్టిగా కృషి చేయడం ప్రశాంతిరెడ్డి గెలుపుకు కారణమయ్యాయి.

## కందుకూరు టిడిపి కైవశం,సంబరాల్లో కూటమి నేతలు

### 18,558 ఓట్ల మెజారిటీతో టిడిపి ఘన విజయం



**కందుకూరు,జూన్ 4,ప్రభాతవార్త :** ఎన్నికల పలితాలతో ఉత్కం ఠకు తెరపడింది.కందుకూరులో టిడిపి పాగా వేసింది.గతంలో వైసిపి ఖాతాలో ఉన్నకందుకూరులో కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపొందారు.వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాధవ్ పై గతంలోఎన్నడూ లేని విధంగా 18.558 ఓట్ల అధిక్యతతో ఇంటూరి నాగేశ్వరరావు అత్యదిక మెజారిటీ తో ఘన విజయం సాధించారు.ఎన్నికల పలి తాలు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి లో జోష్ నింపగా వైసి పిని కోలుకోలేని విధంగా దెబ్బతీ శాయి .ఒకప్రభంజ నంలా ,సునామీలా ఓటరు నిశ్శబ్దంగా తన తీర్పును ఓటు ద్వారా తెలిపాడు.ప్రతీరౌండ్‌లో అధిక్యత కనబరుస్తూ కూటమి విజయం దిశగా అడుగులు వేసింది.కూటమి లో భాగ స్వాములు అయిన జనసేన,బిజేపి,టిడిపి సమిష్టి కృషిపలితమే ఈ విజయంగా పార్టీ నేతలు సంబరాల్లో మునిగి తేలు తున్నారు.గ్రామాల్లో బాణా సంచా కాలుస్తూ కార్య కర్తలు అనందం వ్యక్తం చేస్తున్నారు.కూటమి మ్యాని పెస్టోలోని అంశాలు విజయానికి కారణం అయ్యాయని విశ్లేషకులు అబిప్రాయపడుతున్నారు.నియోజక వర్గంలో టిడిపి గెలుపుతో సర్వత్రాఅనందం వ్యక్తం అవుతోంది. మెజారిటీ 18,558 ఓట్లుతో కందుకూరు చరిత్రను ఈ ఎన్నికలు తిరగరాశాయి.

## సోమిరెడ్డి విజయబావుట...గ్రామాల్లో సంబరాలు



**మనుబోలు, జూన్ 4, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎట్టకేలకు విజయబావుట ఎగుర వేశారు. నాలుగు సార్లు ఓటమి చవిచూస్తూ గెలుపుకు దూరమవుతున్న సోమిరెడ్డి తమ సమీప ప్రత్యర్ధి వైకాపా అభ్యర్ధి కాకాణి గోవర్ధ న్‌రెడ్డిపై 16వేల ఓట్ల మెజార్టీతో విజయదుందుభి మోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగించగా జిల్లాలో అన్ని తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడం విశేషం. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఈ ఎన్నికలు చావోరేవోగా మారాయి. చివరి నిమిషంలో టికెట్ ఖరారు కావడం కూడా సోమిరెడ్డికి ప్రశ్నార్థకంగా మారింది. నెల్లూరు రూరల్ మండలంలోని అల్లిపురంలో నివసిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికల నోటీఫికేషన్ ముందు నెల్లూరు గాంధీ నగర్‌లో తమ సమీప ప్రత్యర్థి గోవర్ధన్‌రెడ్డి పక్క వీధికి మకాం మార్చాడు. ఈ ప్రయత్నంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి అదృష్టం కలిసివచ్చింది. మంగళవారం ఎన్నికల ఫలితాల్లో 16వేల ఓట్ల మెజార్టీతో గెలవడంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల్లో తెలుగుదేశం శ్రేణులు విజయోత్స వాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చారు. సంబరాలు చేశారు. సోమిరెడ్డి ఎట్టకేలకు గెలవడం, తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లల్లో సొంత సోదరుడు గెలిచినంత ఆనందంలో మునిగితేలారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గెలవడం ఎంత ఆనందమో, సర్వేపల్లిలో సోమిరెడ్డి గెలవడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీకి తోడు బీజేపీ, జనసేన నాయకులు కూడా విజయోత్స వాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి తన స్వగ్రామంలోని పిడూరు పాలెం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి విజయోత్స వం చేసుకున్నారు. మండల కేంద్రమైన మనుబోలులో మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభి రామిరెడ్డి, చింతల వెంకటేశ్వరరెడ్డి, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, కలికి రమేష్‌రెడ్డి, సానె వెంకటరమణయ్య, ప్రసాద్, శివుడు రాజాగౌడ్, దామోదర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, రావుల అంకయ్య, రావుల జితేంద్ర ఆధ్వర్యంలో విజయోత్స వ ర్యాలీ నిర్వహించారు. పలు చోట్ల బాణసంచా కాల్చారు. అకంపేట గ్రామంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు ఏలూరు కోదండరామిరెడ్డి, కూండ్ల రామ్‌మోహన్‌రెడ్డి, ఆంజనేయులు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. వెంకన్నపాలెం గ్రామంలో అడపాల శివకుమార్‌రెడ్డి, మేదరమెట్ల హనుమంతనాయుడు, చట్టవపల్లిలో మహేంద్ర, కొలనుకుదురులో కసిరెడ్డి సునీల్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, సురేష్ ఆధ్వర్యంలో విజయోత్స వం చేశారు. గురువిందపూడి గ్రామంలో చెన్నూరు సుధీర్‌రెడ్డి, సర్వేపల్లి శివకుమార్, మోమిడి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమిరెడ్డి విజయంపై బాణసంచా కాల్చి పండుగ చేశారు. కొమ్మలపూడి గ్రామంలో మన్నెమాల భాస్కర్‌రెడ్డి, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కందుల పెంచెలయ్య ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. చెరుకుమూడి గ్రామంలో మేడికొండ శ్రీహరినాయుడు, దొడ్డపనేని రాజానాయుడు ఆధ్వర్యంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలవడం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మడమనూరు గ్రామంలో నూనె లక్ష్మయ్య, ఉడతా విజయ్ ఆధ్వర్యంలో విజయోత్స వం జరిగింది. చెర్లోపల్లిలో కలికి వేణురెడ్డి, పొన్నూరు అశోక్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. వడ్లపూడి గ్రామంలో దన్నేకుల రఘురామనాయుడు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. వీరంపల్లిలో మన్నారపు రఘురామయ్య, పొట్టేళ్ల ప్రసాద్, యాళ్ల యానాది నాయుడు ఆధ్వర్యంలో విజయోత్స వం జరిగింది. జట్లకొండూరు గ్రామంలో వెందోటి భాస్కర్‌రెడ్డి సమక్షంలో విజయోత్స వం నిర్వహించారు. బండేపల్లి గ్రామంలో ఉడతా మస్తానయ్య, యరగర్ల రమేష్, యరగర్ల సుధాకర్, రవి, మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పిడూరు గ్రామంలో టీడీపీ నేతలు తిక్కవరపు శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనరసింహపురం గ్రామంలో సర్పంచ్ కడియాల సునీల్, కరియావుల మధునాయుడు, ఎల్ఐసీ మురళీనాయుడు, సమక్షంలో తెలుగుదేశం పార్టీ సంబరాలు మిన్నంటాయి. స్థానిక కోదండరామపురం హైస్కూల్ వద్ద మోపూరు ధనంజయ్, మణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జనసేన నాయకులు ప్రసాద్, పవన్ కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. మొత్తానికి మండలంలో మంగళవారం సాయంత్రం తెలుగుదేశం విజయోత్స వాలు అంబరాన్నంటాయి.

## ఉదయగిరి కోటపై కాకర్ల విజయం



**వింజమూరు,జూన్4,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో ఉదయగిరి కోటపై ఎన్‌డిఎ కూట మి అభ్య ర్థి కాకర్ల సురేష్ విజయ కేతనం ఎగురవేశారు. కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ ఏ ర్పాటుతో వింజ మూరు కేంద్రం గా ట్రస్ట్‌ను ఏర్పా టు చేసి గడిచిన రెండు సంవత్స రాల నుంచి పెద్ద ఎత్తున సేవా కార్యక్ర మాలతోపాటు ఎంతో మం ది నిరుపేదలకు ఆర్థికసాయ మందిస్తూ ప్రజల మనిషిగా నిలి చాడు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా టిక్కెట్టు సాధించిన తర్వాత తనదైన శైలిలో రాజకీయాన్ని చేస్తూ మంగళవారం జరిగిన ఓట్లు లెక్కింపులో సుమారు 9566ఓట్లు తన సమీప ప్రత్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై సాధించివిజయకేత నం ఎగుర వేశారు. ఉదయగిరి నియోజకవర్గం వైసిపి కంచుకోటగా ఉన్నదని అలాంటి కంచుకోటను బద్దలు కొట్టి తెలుగు దేశం జెండాను రెపరెపలాడించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ప్రజల అండదండలు,వారి ఆశీస్సు లతో విజయాన్నిచేజిక్కించుకున్నాడు. ప్రతి గ్రామానికి తిరిగి వారి సమస్యలను తెలుసుకొని పరి ష్కరించేందుకు ప్రయత్నించే సురేష్‌వైపే ప్రజలు నిలిచారు.తనపై అభిమానం చూపిననియోజకవర్గ ప్రజ లకు, కార్యకర్తలకు, నాయకులకు రుణపడిఉంటానన్నారు. ఉదయగిరినియోజకవర్గాన్ని సమగ్రఅ భివృద్ధేలక్ష్యంగా పనిచేస్తానన్నారు.

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హ్యాట్రిక్



**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త – వైద్యం** సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి సునామి సృష్టించింది. టిడిపి గత కొంతకాలం క్రితం వైసిపి నుంచి రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశంలోని జంప్ చేసి టికెట్ సాధించారు. ఆయన భారీ విజయంతో హ్యాట్రిక్ కొట్టారు. 2014, 2019 ఎన్నికల్లో రెండు దఫాలుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడో దఫా టిడిపి నుంచి పోటీ చేసి ఈ విజయాన్ని అందుకున్నారు. మొత్తం 21 రౌండ్లలో మొదటి రౌండ్ నుంచి సమీప వైసిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పై మెజార్టి కనబరుస్తూ 34,139 ఓట్లతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 3వ సారి ఘన విజయం సాధించారు.

– టిడిపి సునామి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పోటీ చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డికి సౌమ్యుడిగా మంచి పేరు ఉంది. వైసిపి తరపున నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యత చేపట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఎవరిని నొప్పించకుండా తన పని తాను చేసుకునేవాడు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సహజంగా కొంత దూకుడు స్వభావం ఉంది. దీంతో ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలిచే అవకాశం ఉందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి సృష్టించిన సునామీలో నెల్లూరు రూరల్‌లో కూడా వైసిపి మట్టి కరిచింది. దీంతో అభిమానులు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. కేకు కట్ చేసి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి తినిపించారు. బాణాసంచాలు కాల్చి రంగుల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## భారీ ఆధిక్యంతో వేమిరెడ్డి గెలుపు

**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూ రు జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త వే మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన సమీప వైసిపి అభ్యర్థి వే ణుంబాక విజయ్ సాయి రెడ్డి పై ఆధిక్యంతో గెలిచారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో ఏడు నియో జకవర్గాలు ఉండగా అన్నింటిలోనూ స్పష్టమైన మె జారిటీని కనబరిచారు. మొత్తం 24లలో లెక్కింపు కొనసాగుతుండగా రాత్రి పొద్దు పోయే సరికి 15రౌండ్ ఓట్ల లెక్కింపు జరిగింది. అప్పటికే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 6049023 ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి విజయసాయిరెడ్డికి 411838 ఓట్లు వచ్చాయి. వేమిరెడ్డి భారీ ఆధిక్యం వరించింది. మొత్తం రౌండ్ పూర్తి అయ్యే సరికి 245902 మెజారిటీ వచ్చింది.దీంతో వేమిరెడ్డి అనుచరులు టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు తినిపించుకొని తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదించారు.

– **వేమిరెడ్డి రాకతో టిడిపిలో ఫుల్ జోష్** వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ నెల్లూ రు జిల్లా వైసిపి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిం చారు. అయితే ఎన్నికలకు కొద్ది నెలల ముందు వైసి పి అధిష్టానంతో పొసగలేదు. పార్టీకి రాజ్యసభ స భ్యత్వానికి రాజీనామా చేసి టిడిపి చేద్దాం పుచ్చుకు న్నారు. ఆయన కంటూ ఒక ప్రత్యేకమైన బలమైన అనుచరగణం ఉంది. ఆయన కొన్ని సంవత్స రా లుగా విపిఆర్ ఫౌండేషన్ స్థాపించి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఉచితంగా పాఠశాల నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాలలో ఉచిత విద్యత్ పాటు పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్నం భోజనం ఉచితంగానే అందిస్తున్నారు. పేద ప్రజలు కోసం ఆసుపత్రులను స్థాపించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అలాగే జిల్లాలోని అనేక గ్రామాలకు ఆర్‌వో తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా నిర్వహిస్తున్నారు. నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో సైతం రోగులకు ఉచితంగా ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయడమే కాకుండా దాని నిర్వహణను కూడా ఆయనే తీసుకున్నాడు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే వేమిరెడ్డి టిడిపి రావడంతోటే ఆ పార్టీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ నెలకొంది. ఆ పార్టీలో ఉత్సా హం నెలకొంది. ఎన్నికలకు ముందే గెలుపు డిక్లేర్ అయినట్లు ప్రజలు భావించారు. అందుకు అనుగుణంగానే ఫలితాలు ప్రతిభింభించాయి.

– **వేమిరెడ్డి నివవాసంలో సంబరాలు** తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లక్షలాది ఓట్లతో గెలుపొందడంతో నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న ఆయన నివాసంలో అర్ధరాత్రి సమయంలో నాయకులు, కార్యకర్తలతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అక్కడ భారీ ఎత్తున వారణాసించిన పేల్చి కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ధనం ప్రధానం కాదని ప్రజాసేవ పరమార్ధమని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు.నెల్లూరు నగరంలో ఎమ్మెల్యే నారాయణతో కలిసి నెల్లూరు నగరాన్ని అదేవిధంగా నెల్లూరు జిల్లాని అభివృద్ధి పథంలో నడపించడమేనా అధ్యయమ్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న బాదుల్లాకు రూ.30 వేలు నగదు అందజేత



**కావలి రూరల్, జూన్ 4 ప్రభాతవార్త :** కావలి పట్టణం వెంగళరావునగర్ 23వ వార్డులో నివసిస్తున్న షేక్ బాదుల్లా అనారోగ్యంతో బాధపడుతుండటంతో 30 వేల రూపాయలు, ఆయన తండ్రి షేక్ ఖాసీం పండ్ల వ్యాపారం చేసుకునేందుకు తోపుడు బండిని బాదుల్లా స్నేహితులు అందజేశారు. గత నెల 2వ తేది హైబిపితో పెరలాసిస్ సోకి కుడి కాలు, కుడి చేయి, నోటీమాట పోయి బాదుల్లా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న విశ్వోదయ 94-95 బ్యాచ్‌కు చెందిన బాదుల్లా స్నేహితులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష, స్నేహితులు షేక్ సాదుల్లా, హర్ష, హాజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



**బుచ్చి, జూన్ 4, ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వింజం రామానాయుడు, దుగ్గిశెట్టి హరినాద్, ఇనుగూరు సుబ్బారావు, దశరద్, పలువురు టిడిపి నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. కోవూరు నియోజకవర్గంలో మీ విజయం ఒ చరిత్ర అని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపినాయకులున్నారు.

## సంయుక్త సంస్థ కార్యాలయంలో ఉచిత ట్యూషన్ క్లాసులు ప్రారంభం



**కావలి రూరల్, జూన్ 4 ప్రభాతవార్త :** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో 6,7,8,9,10వ తరగతులు చదువుతున్న విద్యార్థినులకు సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో మంగళవారం ఉచిత ట్యూషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు చంద్రశేఖర్, సాయితేజలు మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో పేద పిల్లల కోసం ఉచిత ట్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పేద పిల్లలకు ఉపయోగించుకోవాలని కోరారు. ట్యూషన్ పాయింట్ నిర్వహణకు సహాయం అందిస్తున్న సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తెలిపారు. ఈ ట్యూషన్ పాయింట్‌లో హిందీ, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యం.చంద్రశేఖర్, లక్ష్మిప్రసన్న దంపతులు, పి.వి.సాయితేజ, సౌందర్య దంపతులు, ట్యూషన్ టీచర్లు హాదియా, ఆఫ్రీన్, శంషాద్‌బానులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో టిడిపి సంబరాలు



**ముత్తుకూరు, జూన్4, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గానికి తన జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై గెలుపొందడంతోపాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుతో కూటమి ప్రభుత్వం ఏర్పాటబోతోందని కృష్ణపట్నం టిడిపి నాయకులు బొనిగి ఆనందయ్య, వై.కొదండ రామయ్య, ఏకుల్ల మురళి, రాగాల శివకృష్ణ, మామిడాల శ్రీనివాసులు, కారంశెట్టి ప్రసాద్‌శర్మ, పెద్దపాలెం సుబ్బులు, ప్రళయకారి చిన్న, కోడి మల్లికార్జున, కొండూరి వెంకటేశ్వర్లు, వావిళ్ల వెంకటరమణయ్య, ఇంజేపల్లి ఆదిశేషయ్య, దొడ్ల సురేష్, బొట్టు నారాయణ, కర్పూరపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మదేవం పంచాయతీలో తిరుపతి పార్లమెంట్ టిడిపి గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్‌శర్మ, దీనయ్య, లక్ష్మీప్రసాద్, సతీష్, పల్లాలరవి, షణ్ణవర్ధన్‌రామ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు సంబంధించిన నాయకులు మాట్లాడుతూ ప్రజలు టిడిపిపై విశ్వాసంతో టిడిపిని గెలిపించారని వారి విశ్వాసాన్ని ఒమ్ముచేయకుండా ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని అందిస్తుందని తెలిపారు. పార్టీకి శుభపరిణామన్నారు.

## స్వీట్లు పంపిణీ చేసుకున్న టీడీపీ నేతలు



**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం టీడీపీ సీనియర్ నాయకులు, వారునడ సభ్యులు బెల్లంకొండ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడమే కాకుండా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపు కోవూరు అభివృద్ధికి మలుపు అని, రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తాము ఇదివరకే ఈ విషయాన్ని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విజయ్‌కుమార్ మిత్ర మండలి సభ్యులు ఉన్నారు.

## టీడీపీ గెలుపుతో సంబరాలు



**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపొందడంతో స్థానిక మైథిలి సెంటర్‌లో టీడీపీ, జనసేన నేతలు పూర్తిస్థాయిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన నేతలు గాదిరాజు అశోక్‌కుమార్, మదన్‌రెడ్డిలు ఆ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా కాల్చి , తమ సంతోషాన్ని ప్రజలతో జరుపుకున్నారు. ప్రశాంతిరెడ్డి గెలుపుతో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని, ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

## గాంధీ విగ్రహం సెంటర్‌లో సంబరాలు చేసిన కాపు నేతలు



**కావలి, జూన్ 5, ప్రభాతవార్త :** టిడిపి కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి విజయం సాధించడంతో మంగళవారం మధ్యాహ్నం కావలి పట్టణ గాంధీ విగ్రహ సెంటర్‌లో జాతీయ రహదారిపై కాపు నేతలు బాణాసంచా పేల్చి కేరింతలు కొట్టారు. జై చంద్రబాబు, జై పవన్‌కళ్యాణ్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. స్వీట్ బాక్స్‌లు అందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కాపు నేత నాగిశెట్టి మాలకొండయ్యనాయుడు, జనసేన నేతలు తిరుమలశెట్టి సుధీర్, జనసేన నేతలు పాల్గొన్నారు.

## ప్రతి రౌండ్‌లోనూ ప్రశాంతిరెడ్డి ఆధిక్యత



**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి స్థానిక కనుపర్తిపాడులో ఉన్న ప్రియదర్శిని కళాశాలలో మంగళవారం ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ 24 రౌండ్ల వరకు కొనసాగింది. ప్రతి రౌండ్‌లోనూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 2000 నుంచి 3000 ఓట్ల ఆధిక్యత కొనసాగిస్తూ జరిగింది. మొత్తం జరిగిన 24 రౌండ్లలో ఏ రౌండ్‌లో కూడా వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డి పోటీ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. మొత్తం 24 రౌండ్లు జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో ప్రతి రౌండ్‌లోనూ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రశాంతిరెడ్డి ఆధిక్యతను కొనసాగిస్తూ జరగడం గమనార్హం. ఒకవైపు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లక్ష గడపలకు పైగా తిరగి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వారికి వివరించినా ప్రజలు మాత్రం తమ మొగ్గును టీడీపీ వైపే చూపారు. ముఖ్యంగా ప్రశాంతిరెడ్డి 40 రోజుల పాటు విశ్రామం లేకుండా ఎండలో తిరిగి ఒక్కసారి తనను గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని చెప్పడం కూడా ప్రజలను ఆకట్టుకుంది. దీనికి తోడు నియోజకవర్గంలోని ప్రధాన మండలాల నుంచి వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరడం కూడా ప్రశాంతిరెడ్డికి కలిసి వచ్చింది. వైసీపీలోని గ్రూపులు ఆశించిన మేర ప్రచారం చేయకపోవడం కూడా ప్రసన్న ఓటమికి ఒక కారణమైంది. ముఖ్యంగా ఐదు మండలాలకు సంబంధించి ఒక్కొక్క నియోజకవర్గంలో ఒకరు లేక ఇద్దరు నాయకుల పెత్తనం కూడా ద్వితీయ శ్రేణి నాయకుల్లో నిరాశను కలిగించింది. ఎన్నికలకు ముందు ఓటర్లకు ఇచ్చే తాయిళాలు కూడా ఆశించిన మేర పంపిణీ చేయడంలో వైసీపీ నాయకులు పూర్తిగా విఫలమయ్యారు. ఇది కూడా ప్రసన్న ఓటమికి ఒక కారణమైంది. అదే సమయంలో ప్రశాంతిరెడ్డి తెలుగుదేశం పార్టీ వర్గం ప్రజలకు అన్నివిధాల న్యాయం చేయడంలో పూర్తిస్థాయిలో విజయం సాధించారు. 1957 నుంచి ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా ఒక మహిళా అభ్యర్థి కోవూరు నుంచి అసెంబ్లీకి పోవడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

## కావ్య విజయంతో ఆలింగనం చేసుకున్న బీద రవిచంద్ర



**కావలి, జూన్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మంగళవారం నెల్లూరులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అభినందనలు తెలిపారు. ఇద్దరు ఒకర్నినొకరు ఆలింగనం చేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కావ్యకు స్వీట్ తినిపించారు. టిడిపి కార్యకర్తలు కావ్యను భుజానపైన మోసుకొని కేరింతలు కొట్టారు. దాదాపు 30 వేలు ఓట్లపైచిలుకు కావ్యకు మెజార్టీ రావడంతో అక్కడ సంబరాలు జరిగాయి. తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేయడం, భారీమెజార్టీతో గెలవడంతో కావలి రాజకీయ చరిత్రలో ప్రత్యేకతను చాటిచెప్పినట్లయింది.

## టిడిపి గెలుపు, వైసిపి ఓటమి

**కందుకూరు, జూన్ 4, ప్రభాతవార్త :** కందుకూరు ఈ పేరు రాజకీయాలలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న స్థానం. అక్కడ ఎవరు పోటీలో ఉన్నా ఆ ఎన్నికలు ఉత్కంఠబరితంగానే సాగుతాయి. ఒకప్పుడు దివి శివరాం, మానుగుంట మహీధరరెడ్డి కుటుంబాల మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. అనంతరం దివి శివరాం స్థానంలో పోతుల రామారావు రావడం అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు రంగప్రవేశం జరిగింది. ఇటు మానుగుంట మహీధరరెడ్డి తన దైన మార్కుతో ప్రజలలో ఒక సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. 2019లో వైసిపి టికెట్ ఇవ్వడంతో అత్యదిక మెజారిటీతో గెలుపొంది తన సత్తా చాటారు. 2014లో మహీధరరెడ్డి స్థానంలో కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్న బుర్రా మధుసూధన్ యాదవ్‌ను కందుకూరు బరిలో వైసిపి అధిష్టానం దింపింది. ఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఇష్టానుసారంగా ఎకపక్షంగా అభ్యర్ధులను మార్చడం ఆ పార్టీకి శరాఘాతంలా మారాయి. గెలిచే స్థానాలలో సిటింగ్‌లకు టికెట్ లు ఇవ్వకుండా కొత్త వారిని అక్కడ బరిలో నిలపడంతో కొత్తవారు అక్కడ పరిస్థితులపై అవగాహన లేకపోవడం అప్పటి వరకు అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న వారి సహాయ నిరాకరణ కూడా వైసిపి ఓటమికి కారణాలు గా విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు టిడిపి లో కూడా టికెట్ ఆశించి బంగనడిన వారు ఉన్నా వారిని అధిస్టానం బుజ్జగించడంతో వారు పార్టీ విజయానికి సహకారం అందించారు. మహీధరరెడ్డికి టికెట్ ఇచ్చి ఉంటే గెలుపు ఖాయమనే అబిప్రాయం ఉన్నా అదిష్టానం ఎకపక్షనిర్ణయాలు వారికే బస్మాసుర హస్తంలా మారాయి. కందుకూరు ఖాతాలో ఇంటూరి గెలుపు 19,063 ఓట్లతో అత్యదిక బారీ మెజారిటీ తో చరిత్ర సృష్టించింది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని ముంబయి జాతీయ రహ దారి గీతాంజలి కళాశాల సమీపంలో ఉన్న ఆర్‌కే డ్రీమ్ సిటీలో పనిచేస్తు న్న ఓ ఒరిస్సా నుంచి వచ్చిన కార్మికుడు కుటుంబ కలహాల కారణంగా ఆ ప్రాంతంలో మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆ ప్రాంతం లో సంచలనం కలిగించింది. ఈ ఆర్ కే డ్రీమ్ సిటీ నిర్మా ణంలో ఉన్న పనుల కోసం ఒరిస్సా నుంచి వచ్చిన సుజిత్ అనే కార్మికు డు కుటుంబంతో కలిసి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యం లో భార్య, భర్తల మధ్య తేలికపాటి మనస్పర్థలు రావడంతో భార్య ఊరికి వెళ్లింది. ఈ నేపథ్యంలో తీవ్ర ఆవేదనకు గురైన సుజిత్ పనిచేస్తున్న ప్రాంతంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి వెళ్లి మృత దేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌డిఎ అభ్యర్దుల విజయం ఓ చరిత్ర



**సీతారామపురం జూన్ 4 ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకర్గంలో ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ 9 వేల 566 ఓట్ల మెజార్టీలో ఘన విజయం సాదించడంతో మండల తెలుగు దేశం పార్టీనాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా కేకులు పంఫిణి చేశారు. అనంతరం మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు మాట్లాడుతు కాకర్ల సురేష్‌ని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడ్ని, ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామిలన్ని నెరవేరస్తానంటు మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని అభివృద్ది పథకంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు.

## కావలి శివాజీ సెంటర్‌లో బిజెపి సంబరాలు



**కావలి, జూన్ 4 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఎ కూటమి ఘనవిజయం సాధించడంతో కావలి పట్టణ జాతీయ రహదారిపై శివాజీ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం బిజెపి నేతలు స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కమల, రూరల్ మండల అధ్యక్షులు మామిడాల వెంకటేశ్వర్లు, నూకసాని శ్రీనివాస యాదవ్, కన్వీనర్ సి.వి.సి.సత్యం, బిజెపి నేతలు వింతా రంగారెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, భాస్కర్, నరేంద్ర, సన్నిగంటి శీనయ్య, సుధీర్, రమణారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎన్డీఎ కూటమి విజయానికి కారకులైన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు.

## అల్లూరులో తెలుగుదేశం సంబరాలు



**అల్లూరు, జూన్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడంతో అల్లూరుపేటలో అల్లంపాటి లోకేష్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుతమ్ముళ్ళు సంబరాలు చేశారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్బంగా అల్లంపాటి లోకేష్‌రెడ్డి యువసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర అభివృద్ది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసించారన్నారు. నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి శాసనసభ్యుడుగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలు గెలుపొందడం ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి కృష్ణ, కమల్‌సింగ్, సాయి, అల్లంపాటి లోకేష్‌రెడ్డి యువసేన కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ ఘన విజయానికి హర్షం వ్యక్తం చేసిన పలమాల శ్రీహరిరావు



**నెల్లూరు టౌన్, జూన్ 4, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు సాధించి ఘన విజయం సాధించడం పట్ల ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ది చెందాలి అంటే ప్రత్యేక హోదా తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉందని దీని నివారణకు స్పెషల్ స్టేటస్ తప్పనిసరి అని అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు అందరూ ఆలోచించి ఎన్నికల్లో సరైన నాయకత్వానికి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబునాయుడికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ది చెందాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఒక్కటే మార్గమని ప్రత్యేక హోదా తెచ్చేందుకు కేంద్రంతో ముందుగానే చర్చించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబునాయుడు ఆలోచించి బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తో కలుపుకొని మన దేశ రాజకీయాలను శాసించే మ్యాజిక్ ఫిగర్ మీ దగ్గర ఉంది కాబట్టి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తూ మన ఆంధ్రప్రదేశ్‌కి స్పెషల్ స్టేటస్ తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని అది ఏ పార్టీ అయితే ఇస్తుందో వారికి మద్దతు ఇవ్వాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం కోరుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఉలవపాడులో ఆకాశాన్ని అంటిన సంబరాలు



**ఉలవపాడు, జూన్4 ,ప్రభాతవార్త :** ఉలవపాడు మెయిన్ రోడ్లో జనసేన, టీడీపీ కూటమి కార్యకర్తలు, నాయకులు సంబరాలు అంబరాన్ని అంటాయి. సంబరాలను మంగళవారం ఉలవపాడు మెయిన్ రోడ్లో జరుపుకున్నారు. బాణ సంచా కాల్చి స్వీట్లు పంచారు. తెలుగు తమ్ముళ్లు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పారని కూటమి అభ్యర్ధులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కందుకూరు నియోజకవర్గంలో టీడీపీ ఇంత భారీ మెజార్టీ సాధించడం ఇదే మొదటి సారి అని జై ఎన్టీఆర్ అంటూ జైజై ఐఎన్‌ఆర్ అంటూ వినాదాలు చేస్తూ రోడ్లపై సంబరాలు జరుపుకున్నారు.

## ప్రశాంతిరెడ్డి గెలుపుతో సంబరాలు

**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన స్థానిక ఎన్నికలో తెలుగుదేశం పార్టీ రాక్షస పాలన చర్మగీతం పాడింది ఇందులో భాగంగానే ప్రజలు వైకాపా పార్టీకి తగిన బుద్ది చెప్పి నెల్లూరు జిల్లాలో 8 స్థానాల్లో టిడిపి పార్టీ గెలుపు పొందడంతో ప్రజల్లో ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. కోవూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చరిత్ర సృష్టించింది. ఒక మహిళ కోవూరు గెలవడం ఇదే మొదటిసారి అని వైకాపా అభ్యర్థికి ప్రజలు తగిన బుద్ది చెప్పారని టిడిపి శ్రేణులు బహిరంగ తెలియజేస్తున్నారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మా తురు శ్రీనివాసరెడ్డి, బెజవాడ గొవర్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల గెలుపుతో వింజమూరులో సంబరాలు

**వింజమూరు, జూన్4, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలో మంగళవారం తెలుగుదేశం, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు కాకర్ల సురేష్ గెలుపుతో సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ప్రత్యక్షరాజకీయాల్లోకి వచ్చిన సురేష్ అనతికాలంలోనే ప్రజల మన్ననలు పొంది చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్టు పొంది రేయింబవళ్ళు కష్టపడుతూ ఓటర్లను కలుస్తూ ఉదయగిరి కొండపై తెలుగుదేశం జెండాను రెపరెపలాడించారన్నారు. సేవ చేసే వారికి మంచి చేసే వారికి ఈప్రాంతం ఎప్పుడూ ఆదరిస్తుందనేందుకు నిదర్శనం ఈ విజయమేనన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, తెదేపా యువనాయకులు బయపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, బయపురెడ్డి కేశవులురెడ్డి, తిరుపతాచారి, మంచాల శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులు, గురజాల వాసు, కొంపల్లి శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గ తొలి మహిళా అభ్యరిగా ప్రశాంతిరెడ్డి రికార్డు

### మంత్రి వర్గ విస్తరణలో బర్త్ దక్కే అవకాశం



**బుచ్చి జూన్ 4 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గ తొలిమహిళా శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 50 వేల పైచిలికు ఓట్ల మెజార్టీతో మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైన ఘన విజయం సాధించారు. జిల్లాలో మహిళా ఎమ్మెల్యేగా అద్భుతమైన విజయాన్ని సాధించి ప్రశాంతిరెడ్డి కోవూరు శాసనసభ్యురాలుగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. మహిళా కోటలో మంత్రి వర్గవిస్తరణలో కూడా ఆమె స్దానం దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నెల్లూరు జిల్లా ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో కావలి నియోజకవర్గం నుండి మాగుంట పార్వతమ్మ శాసనసభ్యురా లుగా అసెంబ్లీలో అడు గుపెట్టా రు.అలాగే నేదురుమల్లి రాజ్యలక్ష్మీ వెంకటగిరి శాసనసభ్యురాలుగా మంత్రిగా పనిచేశారు.ప్రస్తుతం జిల్లాల విభజన జరి గిన తరువాత తొలి మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నల్లపరెడ్డి కంచుకోటను బద్దలు కొట్టి చరిత్ర సృష్టించారు. అందువల్ల జిల్లా నుండి తొలి మహిళా మంత్రిగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి చోటు దక్కే అవకాశం పూర్తిగా ఉందని తెలుస్తొంది. అటు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇటు ఎమ్మెల్యేగా ప్రశాం తిరెడ్డి విజయం సాధించడం తెలుగుదేశం పార్టీలో ఆనందోత్స హాలు వెల్లివిరిస్తున్నాయి. కోవూరు నియోజక వర్గంలో విజయం సాధించి అదినేత చంద్రబాబునాయుడు వద్ద మంచి మార్కులు సంపాదించుకున్నారు వేమిరెడ్డి దంపతులు. జిల్లా నుండి ఖచ్చితంగా ఇద్దరికి మంత్రి పదవులు రావడం ఖాయం అందులో ప్ర శాంతిరెడ్డికి బర్త కన్‌ఫాం అని తెలుస్తొంది.

## సామాన్య రైతు కుటుంబం నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జూన్ 4 ప్రభాతవార్త** ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) అంచలంచెలుగా ఎదిగి ఎంతో మందికి ఉపాధి కల్పించి నేడు రాజకీయ రంగంలో తన మార్క్ చూపించి టిడిపి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ఉన్నత విద్యనభ్యసించిన కావ్య అధ్యాపకునిగా పనిచేసి వేలాది మంది విద్యార్థుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన అడుగుపెట్టి వందలాది మందికి ఉపాధిని కల్పించారు. వేలాది మందికి స్థిరాస్థి కల్పన చేశారు. గురురాఘవేంద్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రా లలో తన సంస్థ ద్వారా వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించారు. ప్రజలకు సేవ చేయాలన్న తపనతో కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. ఈ ట్రస్ట్ ద్వారా విద్య, సామాజిక, మౌలిక వస తులు కల్పించేందుకు కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో విస్తృతంగా సేవలందించారు. పాఠశాల విద్యా ర్థులకు బ్యాగులు, ఇతర ఉపకరణాలు అందజేశారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్స్ ఏర్పాటు చేశారు. పాఠశాలల వార్షికోత్స వాల నిర్వహణలో, విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రోత్స హించి ఇతోదిక సహాయాన్ని అందించారు. గ్రామసీమల్లో మంచినీటి కొరత వున్న ప్రాంతాలలో అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. గిరిజనులకు వసతులు కల్పనలో తన దాతృత్వాన్ని చాటిచెప్పారు. కులమతాలకు అతీతంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన ట్రస్ట్ ద్వారా విరాళాలు అంద జేసి అందరి మన్ననలు పొందారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో మంచి సత్స ంబంధాల్ని పెం పొందించుకున్నారు. ఏ ఆపద వచ్చినా కృష్ణారెడ్డి అండగా వుంటారన్న నమ్మకాన్ని సంపాదించుకున్నారు. ఈ రెండు నియోజకవర్గాలలో ప్రజాభిమానం పొందిన కావ్య కృష్ణారెడ్డిని 2019 సంవత్స రంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఎంతో మంది వత్తిడి తెచ్చారు కూడా. 2024లో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించారు. ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలిచి రాజకీయ సంచలనం సృష్టించారు.

**పదవులకు వన్నె తెచ్చిన కావ్య...** జలదంకి మండల సొసైటీ అధ్యక్షుడుగా 2005-06లో పనిచేశారు. జలదంకి మండలాధ్యక్షుడుగా 2006 నుంచి 2011 వరకు కొనసాగారు. ఆయన ఎబివిపి స్టూడెంట్ లీడర్‌గా కూడా పనిచేశారు. కావలి ముసునూరులో నివాసం వుంటున్నారు.

## చరిత్ర సృష్టించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**బుచ్చి జూన్ 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిని ఏర్పాటు చేసి అత్యధిక మెజార్టీ సాధించే దిశగా కృషిచేసిన నాయకుడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అని జనసేన మండలాధ్యక్షులు మాదవ్ ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెం జనసేన నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు 21 స్దానాలలో జనసేన పోటీ చేస్తే 21 స్దానాలు సాదించి దేశ చరిత్రలో తనకుంటు చరిత్రి తిరగరాసుకున్న వ్యక్తి పవన్‌కళ్యాన్ అని అయన కొనియాడారు. ఆయన సిని రంగంలోనే,ఇటు రాజకీయ రంగంలోనే రియల్ హీరో అని కొనియాడారు. టిడిపి,బిజెపి,జనసేన మూడు ఎన్‌డిఎ కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీస్సులతో అద్భుత విజయం సాధించడం శుభపరిణామమని అన్నారు. రానున్న రోజులలో ఆంధ్రప్రదేశ్‌కి మంచి రోజులు వచ్చాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిడిపి,బిజెపి, జనసేన నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు కె .ప్రసాద్, సురేష్,సుదీర్, సాయి, అభిలాష్, అబి తదిరతులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యాలయం వద్ద సంబరాలు

### కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చిన కార్యకర్తలు



**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త - వైద్యం :** 2019 ఎన్నికల్లో జిల్లాలో వైసిపి క్లీన్ స్వీప్ చేయగా ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో తెదేపా అన్ని చోట్ల గెలిచి క్లీన్ స్వీప్ చేసింది. వైసిపిని దెబ్బ కొట్టింది అంతేకాకుండా భారీ మెజారిటీతో పోటీ చేసిన టిడిపి అభ్యర్థుల విజయం దక్కించుకున్నారు. దీంతో నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా అజీస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బేధా రవిచంద్ర ఆధ్వర్యంలో కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. టిడిపి కార్యాలయం వద్ద భారీ స్థాయిలో లెడ్ స్క్రీన్ ఏర్పాటు చేసి కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఫలితాలను చూసేందుకు ఏర్పాటు చేశారు. ఈ సంబరాలు ఉద్దేశించి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, షేక్ అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాలు వైసిపికి చెంపపెట్టు లాంటిది అన్నారు. ప్రజలు వైసిపిని బంగాళాఖాతంలో విసిరేశారన్నారు. రౌడీ రాజ్యానికి అంతం పలికారన్నారు. ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకున్నారన్నారు. తమ పార్టీ వైసిపిలాగా కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. కక్షసాదింపు చర్యలకు పాల్పడమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రసన్నకు తప్పని సెంటిమెంట్

**కోవూరు, జూన్ 4 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో 8 సార్లు పోటీ చేసి రెండు సార్లు ఓటమి పాలైన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి మరలా 2024లో కూడా ఓటమి తప్పలేదు. గతంలో 2004 సంవత్స రంలో ప్రసన్నకుమార్‌రెడ్డి అప్పట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగగా అప్పటివరకు టీడీపీలో ఉన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని ప్రసన్నకుమార్‌రెడ్డికి పోటీ అభ్యర్థిగా నిలిచారు. అప్పట్లో జరిగిన ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి 44790 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 45270 ఓట్లు వచ్చాయి. దీంతో కేవలం 480 ఓట్ల తేడాతో ప్రసన్నకుమార్‌రెడ్డి ఓటమి పాలవడం జరిగింది. అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో అప్పటివరకు కాంగ్రెస్‌లో ఉన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగగా.. ప్రసన్నకుమార్‌రెడ్డి ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి 94108 ఓట్లు రాగా.. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డి 86171 ఓట్లు వచ్చాయి. దీంతో 7937 ఓట్ల తేడాతో ప్రసన్నకుమార్‌రెడ్డి ఓటమి పాలవడం జరిగింది. ప్రస్తుతం 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి వైసీపీ అభ్యర్థిగా మరలా పోటీకి దిగగా.. అప్పటివరకు వైసీపీలో ఉన్న వేమిరెడ్డి దంపతులు టీడీపీ తీర్థం పుచ్చుకుని ప్రశాంతిరెడ్డి కోవూరు టీడీపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి 71803 ఓట్లు రాగా.. టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి 1,21,799 ఓట్లు వచ్చాయి. దీంతో 49996 ఓట్ల తేడాతో ప్రసన్నకుమార్‌రెడ్డి భారీ ఓటమిని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2004లో ప్రారంభమైన ఈ సెంటిమెంట్ ప్రతి పదేళ్లకు ఒకసారి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎన్నికల్లో దెబ్బకొడుతూ ముందుకు సాగడం గమనార్హం. 2004, 2014, 2024లో కూడా ప్రసన్నకుమార్‌రెడ్డి తమ ప్రత్యర్థుల చేతుల్లో ఓటమి పాలు కావడం విశేషం.

## ఆత్మకూరు ఆనం రామనారాయణరెడ్డి విజయం



**ఆత్మకూరు, జూన్4, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పోటీచేసిన మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి తమ సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పై 7,106 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మే 13న జరిగిన ఎన్నికల కు సంబంధించి మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆనం రామనారాయణరెడ్డి విజేతగా నిలిచారు. ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మర్రిపాడు మండలంలో 26,733ఓట్లుకు గాను వైసిపికి 13,794, ఎన్‌డిఎ కూటమికి 12,939 ఓట్లు లభించగా వైఎస్ఆర్‌సిపి 855 ఓట్లు మెజార్టీ లభించింది. అనంతసాగరం మండలంలో 27,725 ఓట్లుకు గాను 14,109 వైసిపికి, 13,616 ఎన్‌డి ఎకూటమికి ఓట్లు లభించాయి. ఆత్మకూరు పట్టణంలో మొత్తం ఓట్లు 17,923 ఓట్లుకు గాను ఎన్‌డిఎ కూటమికి 9846ఓట్లు లభించగా వైసిపి కి 7977 ఓట్లు లభించాయి. 1869 ఓట్లు ఎన్‌డిఎ కూటమి మెజార్టీ లభించింది. ఆత్మకూరు రూరల్‌లో 27,195 ఓట్లుకు గాను ఎన్‌డిఎ కూటమికి 11101 ఓట్లు, వైసిపికి 10094 ఓట్లు లభించగా ఎన్‌డిఎ కూటమి 1007ఓట్లు మెజార్టీ లభించింది. ఏఎస్‌పేట మండలంలో 22,131 ఓట్లుకుగాను ఎన్‌డిఎ కూటమి 10720, వైసిపికి 11411 ఓట్లు లభించగా 691 ఓట్లు వైసిపికి మెజార్టీ లభించింది. సంగం మండలం లో 28,354ఓట్లుకు గాను ఎన్‌డిఎకూటమికి 15900, వైసిపికి 12454 ఓట్లు లభించగా ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి 3446ఓట్లు మెజార్టీ లభించింది. చేజర్ల మండలంలో 23,177ఓట్లుకు గాను ఎన్‌డిఎ కూటమికి 12,749ఓట్లు లభించగా , వైసిపికి 10,428ఓట్లు లభించాయి. 2,321ఓట్లు మెజార్టీ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి లభించింది. మొత్తంగా ఆత్మకూరు నియోజకవర్గంలో మేకపాటి విక్రమ్‌రెడ్డికి , ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల్లో పోటాపోటీగా ఉన్నప్పటికీ ఆనం రామనారాయణరెడ్డిని విజయం వరించింది.

## నీట్-2024 ఫలితాల్లో నారాయణ జయకేతనం



**నెల్లూరు, జూన్4 ప్రభాతవార్త-విద్య :** నీట్-2024 జాతీయస్దాయి ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయన మెడికల్ అకాడమి విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించి జాతీయస్దాయిలో ప్రధమ ర్యాంకును కైవశం చేసుకుని జయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ సింధు,జిఎం మేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతు జాతీయస్థాయిలో తమ విద్యార్థులు కె.సందీప్‌చౌదరి 720 మార్కులతో ప్రదమ ర్యాంకు కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే కె.వెంకటసాత్విక్ 715 మార్కులతో 106 ర్యా ంకు, కె.సౌరబ్ రెడ్డి 715 మార్కులతో 135వ ర్యాంకు,బి.ఫిర్ధౌఈ శశక్705 మార్కులతో 1310 ర్యాంకు, ఎ.చెంచు ఈశ్వర్ ప్రసాద్700 మార్కులతో 1987 ర్యాంకు, సాధించటం జరిగిందన్నారు. అలాగే 320 మెడికల్ సీట్లు తమ విద్యార్థులు సాధించటం గర్వకారణమన్నారు. 700 మార్కులకు పైగా 5మంది, 650 కిపైగా 26మంది, 600కు పైగా 84 మంది మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంరతం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సంస్థ ప్రతినిధులు , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి గెలుపుతో మొక్కులు తీర్చుకున్న టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ



**పొదలకూరు, జూన్ 4, ప్రభాతవార్త :** మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో పొదలకూరు స్థానిక శివాలయంలో మంగళవారం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేయడంతో ఆపద మొక్కుల వాడికి మొక్కును తీర్చుకున్నారు.మాట్లాడుతూ సోమిరెడ్డికి ఏపి క్యాబినెట్‌లో మంత్రి పదవి రావాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారని చంద్రన్న ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

## కాకాణికి ఎదురీత ఈదఫా కేవలం 55 ఓట్లు మాత్రమే ఆధిక్యత



**పొదలకూరు, జూన్ 4, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ సార్వత్రిక ఎన్నికల్లో సొంత మండలం లోనే చతికిల పడ్డారని విశ్లేషకులు భావిస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో తన ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై 5457 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అయితే 2014లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఒక్క పొదలకూరు మండలంలోనే 5457 ఓట్లు రావడంతో ఆ మెజార్టీయే తన నియోజకవర్గ మెజారిటీగా నిలబడింది. అప్పట్లో ఆయన విజయం సాధించడంలో పొదలకూరు మండలం కీలక పాత్ర పోషించింది. తన సొంత మండలంలోని ఓటర్ల ఆదుకోకుంటే లేకపోతే ఆ ఎన్నికల్లో కాకాని ఓటమి చెందేవాడని పలువురు అభిప్రాయపడ్డారు. అలాగే 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి కాకాణి తన ప్రత్యర్థి అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై 14 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ 14వేల ఓట్లలో ఒక పొదలకూరు మండలంలోనే 4606 ఓట్లు ఆధిక్యత సాధించారు. అయితే ఈ దఫా ఎన్నికల్లో మాత్రం కేవలం 55 ఓట్లు మాత్రమే మండలంలో 59937 ఓట్లు ఉండగా 48005 ఓట్లు పోల్ అయ్యాయి. మండలంలోని 73 పోలింగ్ బూతుల్లో ఆరు రౌండ్ల లెక్కింపులో మండలం మొత్తానికి 23785 ఓట్లు మంత్రి కాకాణికి రాగా, టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి 23730 ఓట్లు వచ్చాయి. అయితే గత ఎన్నికల్లో సొంత మండలం అయిన పొదలకూరు నుంచి కాకాణి అత్యధిక మెజార్టీ సాధిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో ఓన్లీ పొదలకూరు టౌన్‌లో 250 ఓట్లు టిడిపికి ఆదిక్యం రాగా, ఈ దఫా 1617 ఓట్లు టిడిపికి ఆదిత్యం లభించింది. అయితే ఎన్నికల్లో పొదలకూరు నుంచే ఆయన పతనం ప్రారంభ మైందని రాజకీయ విశ్లేషకులు చెప్పుకొచ్చారు. ప్రధానంగా మండలంలో మంత్రి కాకాణి ప్రత్యర్థులను కేసుల్లో ఇరికించడం, అతను, అతని అనుచరులు చేపట్టిన అవినీతి, అరాచకాలు, మండలంలో పెద్ద ఎత్తున కోట్ల రూపాయిల వైట్ క్వార్జ్, ఇసుక, గ్రావెల్ దోపిడి, దేగపూడి - బండేపల్లి కాలువ పనులు, కండలేరు లిఫ్ట్, లైనింగ్ పనులు పెండింగ్ ఇవన్నీ పొదలకూరు మండలంలో అతని మెజారిటీ తగ్గడానికి కారణంగా కొందరు చెప్పున్నారు

## కావలి టిడిపి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి 30 వేల పైచిలుకు మెజార్టీతో విజయం



**కావలి, జూన్ 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కావ్య విజయంతో కావలి నియోజకవర్గంలోని పలు కూడళ్లలో, కావలి పట్టణ కూడళ్ళలో టిడిపి నేతలు, కార్యకర్తలు సంబరాలలో మునిగి తేలుతున్నారు. బాణాసంచా శబ్దాలతో హోరెత్తించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అయితే రాత్రి 8 గంటలు కావస్తున్నా 30 వేల 135 మెజార్టీ ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్లు, మూడు ఈవియంలు మొరాయించడంతో వాటి ఫలితాలు కలపాల్సి వుంది. కావలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే సాధించని మెజార్టీ రికార్డును కావ్య సొంతం చేసుకున్నారు. ప్రతి రౌండ్‌లో కావ్య ఆధిక్యతతోనే కొనసాగారు. కావ్య విజయంతో కావలి, నెల్లూరు, ఉదయగిరి ప్రాంతాలలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. కావలి ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీపై నమ్మకం, అధినేత చంద్రబాబునాయుడుపై విశ్వాసం, యువనాయకుడు నారా లోకేష్ నాయకత్వ లక్షణాలు, తనపై వున్న అభిమానంతో ప్రజలు ఆదరించి ఆశీర్వదించి ఇంత పెద్ద మెజార్టీ ఇచ్చారని అందరికి రుణపడి వుంటానన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా పనిచేస్తానన్నారు. కావలి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం వుండేలా, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎన్నికలలో కష్టపడి తనతో నడిచి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

## వైభవంగా కామాక్షితాయి వెండి నందిసేవ ఉత్సవం



**బుచ్చి జూన్ 4 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జుస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్స వాలలో భాగంగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి వెండి నందిసేవ ఉత్స వంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించకున్నారు. పరమేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన వాహనం నందీశ్వరుడు.నందీశ్వరుడి తపస్సుతో పరమేశ్వరుడ్ని మెప్పించి ఆయన వాహనంగా మారిపోయాడు. అటువంటి నందీశ్వరుడి వాహనోత్స వం పరమేశ్వరుడికి ఎంతో ఇష్టమైనది. ఈ ఉత్స వంలో భక్తులు స్వామి ,అమ్మవార్లను దర్శించుకొని పరవశించారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత నేత నూకలపాటి రంగమ్మ జ్ఞాపకార్థం స్పెసిపిక్ ఎండోమెంట్ వారు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ విరుపార్షుల గిరికృష్ణా పర్యవేక్షించారు.

**నేడు శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి రధోత్స వం** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి బుధవారం రధోత్స వంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఈకార్యక్రమానికి సంబందించి ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా,అర్చకులు రధోత్స వానికి సంబందించి కలశస్దాపన చేశారు.

## బీద నివాసంలో గెలుపు సంబరాలు



**నెల్లూరు, జూన్ 4, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలుగు దేశం పార్టీ గెలవడంతో నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో బాణాసంచా పేల్చి కేకులు కట్ చేసి రవిచంద్ర, నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థికంగా వెనక పోయిందన్నారు. అలాగే యువతకి ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. దీంతో యువత ఇతర రాష్ట్రాలకు వలసలు పోవాల్సి న పరిస్థితులను కల్పించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాగే రాష్ట్రంలో టిడిపి నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందని వాళ్లపై అత్యాచారాలు చేయడమే కాక మానభంగాలకు పాల్పడిన వారిపై నేటి వరకు కూడా జగన్మోహన్ రెడ్డి ఆయన నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాంతో పాటు పోలీసులు కూడా వైసిపికి తొత్తులుగా తయారైపోయారని ఆరోపించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక సిలికా మైనింగ్ దోపిడీలకు పాల్పడడమే కాకుండా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గంజాయి రాష్ట్రంగా తయారు చేసిన ఘనుడు జగనని ధ్వజమెత్తాడు. ఏది ఏమైనా జగన్ రాక్షస పాలనకు నేటితో రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సోమిరెడ్డి గెలుపుతో అంబరాన్ని అంటిన సంబరాలు



**పొదలకూరు, జూన్ 4, ప్రభాతవార్త :** సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తన ప్రత్యర్థి మంత్రి కాకాణి పై 15994 ఓట్లతో భారీ మెజార్టీ సాధించి విజయం పొందడంతో మండలంలోని టిడిపి నాయకులు, తెలుగు యువత సంబరాలను చేసుకున్నారు. తొలుత సంగం రోడ్‌లోని ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ జమీర్ భాషా ఇంటి వద్ద నుంచి ద్విచక్రవాహనాలలో చంద్రబాబు నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీలతో ర్యాలీగా బయల్దేరి స్థానిక పంచాయితీ బస్టాండ్‌లో సంబరాలు చేసుకున్నారు. జమూనా హాలు సెంటర్‌లో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాక్షస పాలన అంతమొందిందని ఇక రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, క్కయ్య నాయుడు, మల్లినేని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో పొదలకూరు మండలం చెర్లోపల్లికి చెందిన నాగేళ్ల వెంకటేశ్వర్లు నాయుడు, కాకాణి రమణారెడ్డి కాలనీకి చెందిన రావూరు బాబు, కేతు సుధాకర్ రెడ్డిలు మంగళవారం తిరుమలకు కాలినడకన తతిరుమలకు బయలుదేరారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో పొదలకూరు మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ మరికొందరు మహిళలతో కలిసి స్థానిక విగ్నేశ్వర ఆలయంలో నూటక్కొ కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు.

## వేమిరెడ్డి దంపతులను కలసిన మేకపాటి దంపతులు



**మర్రిపాడు, జూన్4, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పోటీ చేసి అఖండ విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలిగా విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ప్రచార కార్యదర్శి మేకపాటి శాంతకుమారి లు మంగళవారం నెల్లూరులో కలిసి అభినందనలు తెలిపారు. సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మేకపాటి దంపతులు ఎన్నికల్లో విజయం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనకు చరమగీతం పాడిందన్నారు. 14సంవత్స రాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్నారన్నారు. రానున్న కాలంలో ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిపరంగా అగ్రభాగాన ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.